## రేపు రత్నాపూర్‌లో భవాని మాత జాతర ఉత్సవాలు

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ఈ నెల 23వ తారీఖున జరిగే 24వ భవాని మాత ఆలయ వార్షికోత్సవాలను (జారత)ను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో ఈ నెల 14వ తారీఖు నుంచి దేవి పురాణం, ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, రాత్రిళ్ల భజన కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు జాతర కమిటి అధ్యక్షులు కర్ణాటకలోని గాద్గి గ్రామానికి చెందిన రాములు సేట్, ఉపాధ్యక్షులు కర్ణాటకలోని బీదర్‌కు చెందిన జగన్నాథ్‌రావు నానకేరిలు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఆలయంలో ఈ నెల 14వ తారీఖు నుంచి ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు, రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు మల్లికార్జున్ శాస్త్రిచే దేవి పురాణం, ఆలయ అర్చకులు ఈరప్పస్వామి హిరేమఠ్‌చే ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా 23న ఆలయంలో ఉదయం 8 గంటలకు రుద్రాభిషేకం, గ్రామం లో పల్లకి సేవ, భక్తులకు అన్నదానం, రాత్రి 10 గంటల నుంచి సంగీత్ దర్బార్ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఆలయానికి ఆయా పీఠాధిపతులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## 14వ సామాజిక తనిఖీ నిర్వహించిన అధికారులు



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

**తొగుట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
తొగుట మండల పరిషత్ కార్యాలయంలో 14వ సామాజిక తనిఖి డిఆర్‌డిఓ బాలకృష్ణ అధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా పని చేసిన టీఏ ఎఫ్ఎలను అభినందించారు. మునుముందు గ్రామంలో ఉపాధి హామీలో నిర్వహించే పనులపై ప్రజలకు అవగాహన కల్పించి సమర్థవంతంగా నిర్వహించాలని టీఏ ఎఫ్ఎలను, ప్రజాప్రతినిధులను కోరారు. పలు గ్రామాలలో జరిగిన అవకతవకలపై రూ.68467 జరిమానా విధించినట్లు తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ శ్రీధర్‌ను ఎంపిపి సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి గారి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి వేల్పుల స్వామి ముదిరాజ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎంపిఓ చందన, ఏపీవో కిషన్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపల్‌లో రసవత్తర రాజకీయం

## -మున్సిపల్ చైర్మన్‌పై మరోసారి అవిశ్వాస తీర్మానం



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం

**గజ్వేల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్‌సి.రాజమౌళిని ఎన్నికైనప్పటి నుండి పాలకవర్గ సభ్యులతో సయోధ్య లేకపోవడంతో రోజు రోజుకు విమర్శలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్‌పై కొందరు పాలకవర్గ సభ్యులు అక్కసు వెల్లగక్కుతూ మున్సిపాలిటీలో ఎలాంటి సమావేశాలు జరిగినా వాకౌట్ చేసుకుంటూ చైర్మన్‌పై వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి హరీష్‌రావుల సహకారంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే దృఢనిశ్చయంతో మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని చైర్మన్‌గా ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న బడా నేతలే ఇతర పాలకవర్గ సభ్యులకు మద్దతు ఇస్తూ పాలకవర్గంలో చిచ్చు రేపినప్పటికీ గతంలో ఒకసారి మున్సిపల్ చైర్మన్‌పై జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రం అందించారు. అప్పటి నుండి మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని మార్చాలని ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా పాలకవర్గ సభ్యులతో కాలేదు. తదనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు ఎవరూ లేకపోవడంతో ఇక మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం ఉండబోదని ఊపిరి పీల్చుకునే తరుణంలోనే మరోసారి మున్సిపల్ చైర్మన్‌పై గత వారం పది రోజుల నుండి పాలకవర్గ సభ్యులు అవిశ్వాసానికి తెరలేపారు. బుధవారం జరిగిన బడ్జెట్ సమావేశానికి పాలకవర్గ సభ్యులు గైర్హాజరై అదేరోజు సాయంత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్‌ను కలిసి 14 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని తీర్మాణ పత్రం అందజేశారు. దీంతో మున్సిపాలిటీలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి అవిశ్వాసం ఒకవేళ నెగ్గితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అన్ని నియోజకవర్గాల్లో మున్సిపల్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టినప్పటికీ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో అవిశ్వాస తీర్మానం ఉండదనుకున్న సమయంలో హాట్ టాపిక్‌గా మారింది.

**అవిశ్వాసం అభివృద్ధి కోసమా, కుర్చీ కోసమా**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం ఎందుకు పెడుతున్నారో, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కాలేదా లేక సొంత లాభం కోసమా? పాలకవర్గ సభ్యుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసం నెగ్గితే ఏ పార్టీకి లాభం ఉంటుందో, గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ తప్ప ఏ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్లు లేకపోవడంతో ఎవరు మున్సిపల్ చైర్మన్ అవుతారో వేచి చూడాల్సిందే. గతంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై అవిశ్వాస తీర్మాణం పెట్టిన వారు తన అవినీతిని నిరూపిస్తే చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని బహిరంగంగా ప్రకటించారు. ఏదైనా అవినీతి ఉంటే పాలకవర్గ సభ్యులు, చైర్మన్ మధ్య సయోధ్య కుదుర్చుకుంటే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని, ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గంపై అధిష్టానం దృష్టి సారించాలని పలువురు కోరుకుంటున్నారు.

**నిధులను దుర్వినియోగం చేసిన చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో నిధులను దుర్వినియోగం చేసిన చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్‌లపై చర్యలు తీసుకోవాలని పాలకవర్గ సభ్యులు బొగ్గుల చందు, కూరాకుల శ్రీనివాస్, రజితగౌడ్, మామిడి విద్యారాణి, మర్కంటి వరలక్ష్మి, బాలమణి, అల్వాల బాలేష్, షహనాజ్, అత్తెల్లి శ్రీనివాస్, పంబాల అర్చన తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిపై గతంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రం అందించామని, మరోసారి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని తీర్మానం అందించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో అనేక అక్రమాలు చేసి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఏ పని చేసినా డబ్బులు డ్రా చేసే విషయంలో ఎవరికి చెప్పకుండా చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకిస్తూ బుధవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి హాజరుకాలేదని పేర్కొన్నారు.



జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు తీర్మాన పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

## 9న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**-న్యాయవాదులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



జిల్లా కోర్టులో న్యాయవాదులకు సూచనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మార్చి 9వ తారీఖున నిర్వహిచే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ కే ప్రభాకర్ అధ్యక్షతన, సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు ఆధ్వర్యంలో జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులతో లోక్ అదాలత్ విజయవంతానికి తీసుకోవాల్సి జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్‌రావు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో సివిల్, మోటారు వెహికల్ యాక్సిడెంట్స్ కేసులు రాజీ పడేలా చూసుకోవాలని సూచించారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోకుండా రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకునే కలిగే ప్రయోజనాలపై కక్షిదారులకు వివరించాలన్నారు. సమావేశంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

**-సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను**



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీను

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది అని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. మండల పరిధిలోని రాఘవాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూఢనమ్మకాల నిర్మూలన, విద్య అవశ్యకత, మహిళల రక్షణ అనే అంశాలపై సీపీ అదేశాల మేరకు ఎస్ఐ అపూర్వరెడ్డితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ శాస్త్రీయ సైన్స్ విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమన్నారు. విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని అసరా చేసుకొని అర్థికంగా మోసం చేస్తున్నారని తెలిపారు. సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమని సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ఎస్ఐ అపూర్వరెడ్డి తదితరులు మాట్లాడారు. సైన్స్ మ్యాజిక్ షోను నరేష్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పరమేశ్వరి, పోలీసు సిబ్బంది రవిరాజ్, రాజు, ఇంచార్జి హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 21.ప్రభాతవార్త:**
నర్సాపూర్‌మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులోని చాకలి వాడలో బుదవారం నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ సిసి రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఈ సిసి రోడ్ల పనలను ఆ వార్డు కౌన్సిలర్ సరితా ఆంజనేయులుగౌడ్ తో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి ఈ సిసి రోడ్ల పనులను ప్రారంబించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఈ వార్డులో సిసి రోడ్లనిర్మాణాలు లేకపోవడంతో ఈ వాడ ప్రజలు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఈమేరకు మున్సిఫల్ నిధులు నుండి ఈ వార్డులో సిసి రోడ్లను వేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులల్లో నాణ్యత గా ఉండేవిదంగా చేయాలని సదరు కాంట్రాక్టర్ కు మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరిత ఆంజనేయులుగౌడ్ నాయకులు నాగేశ్, పెంటయ్య, అంజయ్య, నరేశ్‌గౌడ్, నాగేశ్, శివ, స్వామి, నాగభూషణం, సైఫ్ అలీ పాల్గొన్నారు.



నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో సిసి రోడ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ తదితరులు

## మాతృభాష చాలా గొప్పది


**-జవహర్ నవోదయలో ఘనంగా మాతృభాషా దినోత్సవం**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నవోదయ ప్రధానాచార్యులు రాజేందర్

**వర్గల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
మాతృభాష చాలా గొప్పదని జవహర్ నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులు దాసి రాజేందర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జవహర్ నవోదయ విద్యాలయలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలోని ఉపాధ్యాయులతో కలిసి ప్రధానాచార్యులు రాజేందర్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవోదయ విద్యార్థులు మాతృభాష పట్ల వారి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు రాజేందర్ మాట్లాడుతూ మాతృభాష ప్రాముఖ్యతను కొనియాడారు. పర భాష అభ్యాసనం మాతృభాష అభ్యాసానికి అడ్డంకి కాకూడదని, తాను కూడా మాతృభాషలోనే ప్రాథమిక, మాధ్యమిక విద్యను అభ్యసించానని, తర్వాత పరాయి భాషను తప్పక నేర్చుకోవాల్సి వచ్చిందని, ఇప్పటికి తాను తెలుగు అభిమానినే అని పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు శ్రీకృష్ణ దేవరాయల కాలంలో తెలుగు భాష గొప్పతనాన్ని, దేశ భాషలందు తెలుగు లెస్స అన్న విషయాన్ని తెలియజేశారు. ఈ వినూత్న కార్యక్రమ నిర్వహణ ద్వారా నూతన వరవడికి శ్రీకారం చుట్టిన తెలుగు అధ్యాపకులు మైలవరపు విజయ్‌కుమార్ వందన సమర్పన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని సఫలీకృతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాతృభాష దినోత్సవ ప్రాముఖ్యతను సహేతుకంగా విశ్లేషించి ఆహుతులు అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌లో చెలరేగిన మంటలు



సబ్‌స్టేషన్‌లో చెలరేగుతున్న మంటలు

**సిద్దిపేట, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
సిద్దిపేటజిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా సమీపంలో గల 130 కెవి సబ్‌స్టేషన్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సబ్‌స్టేషన్‌లో చెలరేగిన మంటలను ఫైరింజన్ల సహాయంతో ఆర్పివేస్తున్నారు. మంటలు చెలరేగడానికి కారణాలు తెలియరాలేదు. పెద్దఎత్తున్న ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తుంది.

**సంఘటన స్థలాన్ని పరిసీలించిన ఎమ్మెల్యేలు**

ముస్తాబాద్ చౌరస్తా సమీపంలో గల 130 కెవి సబ్‌స్టేషన్ సంఘటన స్థలాన్ని మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘటన విషయాలను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వెంటనే ఎమ్మెల్యే హరీష్ రావు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడి ఇతర ప్రాంతాలను నుండి ఫైరింజన్ల తెపించి మంటను అదుపులోకి తీసుకురావాలని కోరారు.

## కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానంలో భాగమైంది

**-విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలి**
**-మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది..మంచిగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**
**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానంలో భాగమైందని..రాబోయే కాలంలో మొత్తం కంప్యూటర్ కాలమేనని..విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హైదారాబాద్ జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్, సిఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను అయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంటుందని మంచిగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపాలన్నారు. ప్రతి విద్యార్థి టెన్త్‌లో 10 జిపిఎ సాధించాలన్నారు. జిల్లాలో ఎక్కువ మంది బాలికలు చదివే పాఠశాల ఇదేనని పేర్కొన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. 10 జిపిఎ సాధించే విద్యార్థులకు ఐప్యాడ్స్ అందిస్తానని తెలిపారు. పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. త్వరలోనే పాఠశాలకు కంప్యూటర్ శిక్షకున్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో యాదవరెడ్డి, సెక్టోరియల్ అఫీసర్ రామస్వామి, కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్, బిఆర్ఎస్ శ్రేణులు రాజనర్సు, మారెడ్డి రవీందర్‌రెడ్డి, సాయిరాం, హెచ్ఎం మనోహర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో బహుమతి పొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే జ్ఞాపికలను అందించారు.

**కుట్టు మిషన్స్ అందజేత**

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లిలో బుధవారం గ్రామంలోని 15 మంది మహిళలకు ఇటీవల ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చారు. కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్స్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా అందజేశారు. కుట్టు మిషన్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు సిద్దిపేటలో సిరి పిల్లల అసుపత్రిని అయన ప్రారంభించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కౌడిపల్లి లోప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ,ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులు

**కౌడిపల్లి ,ఫిబ్రవరి 21.ప్రభాతవార్త:**
కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని , సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుదవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్బంగా ఆసుపత్రిలోని రికార్డులను, ఫార్మసీని, ల్యాబ్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా సిబ్బందితో చర్చించి అనుమతులు లేకుండా విధులకు గైరాజరైన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మీడియాతో మాట్లాడుతూ కౌడిపల్లి ఆసుపత్రిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇక్కడ మెదక్ జిల్లాలోనే రెండవ స్థానంగా డెలివరిలీ లు జరుగుతున్నాయని అన్నారు. ఇక్కడ కొత్తగా ఏడు మంది స్టాఫ్ నర్సులు రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో లేక పోవడం పై ఆయన మండి పడ్డారు. అటెండెన్స్ రికార్డుల్లో రిమార్కులు రాసి డిఎం అండ్ హెచ్ఓ, డిసిహెచ్ లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రేపటి లోగా గైర్హాజరు గా ఉన్నవారి పై చర్యలు తీసుకోవాలని అలాగే సమయ పాలన పాటించాలన్నారు. నేషనల్ హై వే పక్కన గ్రామీణ ప్రాంతం కావడంతో ఎక్కువ మంది రోగులు వచ్చె అస్కారం ఉండడంతో డాక్టర్లు, సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ విజయ నిర్మల, హెచ్ ఈ మంగ, హెచ్ ఈఓ సురేందర్, సిహెచ్ఓ ఎలిజబెత్ రాణి, కౌడిపల్లి డాక్టర్ ప్రవీణ్‌కుమార్,.హెల్త్ సూపర్ వైజర్ రమేశ్, మార్త సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

**గజ్వేల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ సందర్శించారు. అంగన్‌వాడీలో చిన్నారులకు పోషకాహార లోపాలు తలెత్తకుండా ఉండేందుకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల్లో చిన్న వయసు నుండే సరైన ఎదుగుదల ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం ఏర్పడకుండా అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం, బాలామృతం ప్లస్‌ను సరైన విధంగా వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలకు, బాలింతలకు హిమోగ్లోబిన్ తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల ఎత్తు మరియు బరువులను స్వయంగా పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే గుడ్ల నాణ్యతను పరిమాణమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, శ్రీగిరిపల్లి మెడికల్ ఆఫీసర్, సిడిపిఓ వెంకటరాజం, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్ మనోహరమ్మ పాల్గొన్నారు.



చిన్నారుల తల్లులకు అవగాహన కల్పిస్తున్న గరిమ అగర్వాల్

# విద్యతోపాటు అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



చింతల్ కార్పొరేటర్ మహ్మద్ రషీదా బేగం మహ్మద్‌రఫీని సత్కరిస్తున్న దృశ్యం

**కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21 ప్రభావార్త: విద్యార్థులను విద్యతోపాటు అన్ని విభాగాలలో చైతన్యవంతుల్ని చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా బేగం మహ్మద్‌రఫీ అన్నారు. చింతల్ డివిజన్ ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ సిల్వర్‌జూబ్లీ వేడుకలు మహరాజా గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అతిధులు ట్రస్మా మేడ్చెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేశ్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ సమీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన సిల్వర్‌జూబ్లీ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ట్రస్మా తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థుల సమర్థ నాయకత్వంపైనే దేశభవిషత్ అధారపడి వుందన్నారు. ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ సమీర్ అహ్మద్ మాట్లాడుతూ ఉత్తమవిద్యా ప్రమాణాల అమలుకు ప్రియదర్శిని మోడల్ హైస్కూల్ ప్రత్యేక కేంద్రంగా గుర్తింపు పొందిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ క్రీడల విభాగం చైర్మెన్ అసదుద్దీన్, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాకాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మెన్ హుస్సేన్, జిహెచ్ఎంసి మైనార్టీసెల్ చైర్మెన్ షేక్ అర్షద్, ఎం.బి.టి. అధికార్థి అమ్జదుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# భూగర్భ జలాల వినియోగంపై పన్ను విధించొద్దు : ఎమ్మెల్యే లాస్య



బోర్ నీళ్లపై పన్నులు విధించకూడదని కంటోన్మెంట్ బోర్డు సిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లాస్య నందిత, మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: బోర్‌వెల్స్ నియంత్రణ, నిర్వాహన పేరిట బోర్‌వెల్స్‌కు మీటర్లు బిగించి పన్నులు వసూల్ చేయాలని కంటోన్మెంట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు ఎమ్మెల్యే లాస్య నందిత బుధవారం బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. బోర్ వెల్స్ నీటి వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శ కాలపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేసిఆర్ ప్రజలందరికి ఉచిత మంచినీటిని అందించారన్నారు. బోర్ నీటికి కానీ, తాగునీటిని కానీ పన్నులు విధించకుండా ఉచిత మంచినీటిని సరఫరా చేయడం జరిగిందన్నారు. భూగర్భ జలాల పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బోర్డు పరిధిలో అమలు చేయాలి స్వస్తుందని సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తెలుకుంట సతీష్ గుప్త, కిరణ్, సాయి పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం

సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రక్షించకుందాం-దేశాన్ని కాపాడుకుందాం, ఇవిఎంలు వద్దు-బ్యాలెట్ ముద్దు, బిసి, ఓబిసి, మైనార్టిలకు రాజ్యాధికారంలో రిజర్వేషన్‌లు కల్పించాలని అనే నినాదంతో ప్రజలంతా ముందుకు రావాలని డా.బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రాజలింగం, పి.జగన్నాధం పిలుపునిచ్చారు. బయం నీడలో భారతీయ బడుగు బలహీన వర్గాల బ్రతుకులు వద్దని, ధర్మం, ఆధర్మం అనే ముసుగులోని మూఢ నమ్మకాల్లో బానిస బ్రతుకులు వద్దని ఆయన సూచించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మనుస్మృతి వర్ణ వ్యవస్థలో ఈ సూద్రుల జీవన విధానం దారుణంగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టిలుగా ఉన్న మనం మనుషులుగా సమనత్వ విలువలతో ఆత్మగౌరవంగా బ్రతుకుదామని వారు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మన జీవన విధానాన్ని లిఖిత పూర్వకంగా నేటి రాజ్యాంగం ద్వారా మనకు సమానత్వ విలువలు, హక్కులు కల్పించిన డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందామన్నారు.

# అధికార భాష అయిన తెలుగును పరిరక్షించాలి

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**




సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: అధికార భాషగా తెలుగును ప్రకటించినప్పటికీ అది క్షేత్రస్థాయిలో అమలుకు నోచు కోవటం లేదని, ప్రభుత్వం చిత్తశుద్ధి తో తెలుగు భాషను పరిరక్షించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తెలుగు భాసా సాహితీవేత్తలైన దాశరథిరంగా చార్యులు, కళోజి, డాక్టర్ సి.నారాయణరెడ్డి వంటి మహనీయులను స్మరించుకుంటూ వారి పేర్లమీద స్మారక అవార్డులను తెలుగు భాష కోసం పాటుపడుతున్న సాహితీ మూర్తులకు అందచేయాలని కోరారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ట్యాంక్‌బండ్‌పై సాహితీ వైభవానికి ప్రతిరూపంగా కళామతల్లికి, తెలుగుజాతికి సేవలు చేసిన వారి విగ్రహాలను, తెలుగు వెలుగుల కళామూర్తుల ప్రాంగణాలను నిర్మించటం జరిగిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ఘాట్ కూడా శిధిలావస్థకు చేరిందని, వెంటనే ప్రభు త్వం స్పందించి, కళాప్రాంగణాలకు, ఎన్టీఆర్ ఘాట్‌కు మరమ్మత్తులు చేయించి, పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, యాదగిరిరావు, రాజు పాల్గొన్నారు.

# వినాయక మండపం స్టేజ్ తొలగింపు



గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి 21ప్రభాతవార్త: పుట్ పాత్ అక్రమణ పేరుతో జిహెచ్ఎంసి సిబ్బంది ఆరు దశాబ్దలుగా కొనసాగుతున్న గణేష్ మండప స్టేజ్‌ను నేలమట్టడం చేయడంతో స్థానిక బస్తీవాసులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొగ్గులకుంట ప్రధాన రోడ్డులోని పుట్ పాత్ సమీపంలో కొద్ది సంవత్సరాలుగా,స్థానిక బస్తీవాసులు,యువక్ సంఘ్ ఆద్వర్యంలో గణేష్‌ఉత్సవాలు,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అధ్యక్షులు పి.ఎల్.రాబసన్స్,ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్,ప్రధాన కార్యదర్శి డిఎల్ జ్ఞానేశ్వర్,శివానంద్,జేమ్స్‌లు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓ వ్యక్తి అక్రమంగా నాలుగు అంతస్థుల భవనం నిర్మాణం చేపడుతున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు.ఈవిషయానికి స్థానిక కార్పొరేటర్ ఓంప్రకాష్‌బిస్వా,గోషామహల్ నియోజకవర్గం కన్వీనర్ కృష్ణలతోపాటు నగర మున్సిపల్ కమీషనర్ రోనాల్డ్‌రోస్‌కు విన్నవించినట్లు చెప్పారు.కూల్చివేసిన వినాయక మండపం స్టేజ్‌ను తిరిగి పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

# పాడైన పవర్ బోర్ వెల్స్‌ను రిపేర్ చేయించాలి



డిఎంసికి వినతిపత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎ.వినోద్‌కుమార్ తదితరులు

బేగంబజార్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: రానున్న వేసవి కాలంలో నేపథ్యంలో గోషామహల్ నియోజక వర్గం పరిధిలోని పాడైన పవర్ బోర్ వెల్స్‌ను రిపేర్ చేయించాలని గన్‌ఫౌండ్రి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆర్.ఎ.వినోద్ కుమార్ కోరారు.ఈ మేరకు గోషామహల్ నియోజకవర్గం, జిహెచ్ఎంసి సర్కిల్14 డిప్యూటి మున్సిపల్ కమీషనర్ విద్యాధర్‌ను కలిసి నియోజకవర్గంలో పాడైపోయిన బొర్‌వెల్స్‌ను మరమ్మత్తులు చేయించాలని వినతి పత్రం సమర్పించారు.అందుకు ఆయన స్పందించి రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా పాడైన పవర్‌బోర్‌వెల్స్‌ను మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిమాన్ పాల్గొన్నారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: వేసవి కాలం ఆరంభంలోనే మధ్యాహ్నం విపరీతమైన ఎండలు మండిపోతున్నాయని పలు ప్రధాన కూడళ్ల వద్ద 'దాహం' తీర్చుకుందామంటే ఎక్కడ చలివేంద్రాలే లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగేందుకు మంచినీరు చలివేంద్రాలు లేక దప్పిక తీర్చుకునేందుకు శీతల పానీయాలను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలు ఆరంభంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ముందు ముందు ఇంకెంత వరకు ఎండలు మండుతాయోనని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పలు సేవా సంస్థల వారు, రాజకీయాలకు చెందిన వారు ప్రజల దాహం తీర్చేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛంద సేవా సంస్థల వారు, ఎలాంటి రాజకీయ పార్టీలవారైనా చలివేంద్రాలపై దృష్టిసారించి కొంతవరకైనా దాహం తీర్చేందుకు ముందస్తుగా అడుగేయాలి.

## కాలుష్య నివారణకు పర్యావరణాన్ని కాపాడాలి : చంద్రశేఖర్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్వీరాన్ మెంటల్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు చంద్రశేఖర్, యాదయ్య, మల్లేశ్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: నేటి సమాజంలో మానవాలికి జరుగుతున్న ఆరోగ్య, అనారోగ్య పొల్యూషన్‌లతో ప్రజలు పలురోగాల బారిన పడుతున్నారని ఎన్వీరాన్ మెంటల్ ప్రొటెక్షన్,బయో డిజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎల్.చంద్రశేఖర్ రావ్,రాష్ట్ర అధ్యక్షుడు గందమాల యాదయ్యలు తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ పికెట్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణకై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు వచ్చే 31న సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలుష్యం వల్ల పర్యా వరణం కలుషితం అయి మానవాళి మనుగడకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోత్కూర్ మల్లేశ్, ప్రతినిధులు కె.బి.నర్సింగ్‌రావ్, అప్పా రావ్, మహేశ్, శ్యామెల్ లక్ష్మణ్‌రావ్ పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలి

**వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన కడమంచి ముత్తయ్య**

సైఫాబాద్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఒక వైపు అర్థశతాబ్దంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే మరొక వైపు బెడ బుడగ జంగాల ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న తనకు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బెడ బుడగ జంగాల వెల్ఫేర్ అసోసియేషన్ నేత కడమంచి ముత్తయ్య పార్టీ అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముత్తయ్య మాట్లాడుతూ తాను పార్టీకి, పేద ప్రజలకు అందించిన సేవలను పార్టీ అధిష్టాన వర్గం గుర్తించి తెలంగాణ ప్రభుత్వంలో నామినే టేడ్ పదవులలో అవకాశం కల్పించాలని వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. పార్టీ తనకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నానని అయన అశాభావం వ్యక్తం చేశారు.

## డిప్యూటి మేయర్‌ను శ్రీలత శోభన్‌రెడ్డిని కలిసిన నూతన డిసి సుభాష్ రావు



తార్నాక, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ సర్కిల్ నూతన డిప్యూటీ కమీషనర్‌గా ఇటీవల పదవీభాధ్యతలను స్వీకరించిన సుభాష్ రావు బుధవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిసికి డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సంగీతానికి పెద్దపీటవేసి, శృతిలయలు నేర్పిన దర్శక యశస్వీ కళాతపస్వీ విశ్వనాథ్

చిక్కడపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఐదు దశాబ్దాలుగా చిత్రసీమపై చెరగని ముద్రవేసిన 'కళాతపస్వీ' విశ్వనాథ్ అభినందనీయులు అని దూరదర్శన్ విశ్రాంత అధికారి విజయదుర్గ, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. రిషి మ్యూజికల్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో కళాతపస్వీ కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా 'ఆనతినీయరా హారా' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేతలు యోగిత అక్కిరాజు, ప్రభంజన్ అక్కిరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విజయదుర్గ, వంశీ రామరాజు మాట్లాడారు. ప్రశస్తమైన సినిమాలను సృష్టించి తెలుగు సినిమాకు గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిన కళాదర్శకుడు విశ్వనాథ్ అని, ఆయనకు జాతీయస్థాయిలో తెలుగు సినిమా స్థాయిని రెపరెపలాడించారని, ఆయన నిర్మించిన 60 చిత్రాల్లో ఎన్నో గొప్ప అవార్డులను, రివార్డులను సొంతంచేసుకున్నారన్నారు.



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటో వార్డులో కార్పోరేటర్ తలారి చంద్రశేకర్‌తో కలిసి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శరత్‌చంద్ర

# భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.. కన్నుల పండువగా జరిగిన "ద్వాదశ జోతిర్లింగాల" మహాపడిపూజ**



వట్టినాగులపల్లిలో జరిగిన ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : భగవన్నామ స్మరణంతో సర్వ పాపాలు హరించుకుపోతాయని రాజేంద్రనగర్ శాసన సభ్యులు తొలుకంటి ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట మండలంలోని వట్టినాగులపల్లి గ్రామంలో "ద్వాదశ జ్యోతిర్లింగాల" మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది స్వాములు, భక్త జనుల జయ జయ ధ్వనుల మధ్య, సురేష్ గురు స్వామి చేతుల మీదుగా ఈ పడిపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వట్టినాగులపల్లి మొత్తం జ్యోతిర్లింగాల విశిష్టతను తెలిపే భక్తిగీతాలాపనతో మారుమ్రోగిపోయింది. ఈ వేడుకలలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఓ వైపు ఆధునికత, మరోవైపు ఆధ్మాతికత రెండింటిని ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే స్వామి మాలలు వేసి మండలం రోజుల పాటు కఠిన నియమాలను ఆచరిస్తూ, భక్తి,శ్రద్ధలతో పూజలు చేయడం శుభ పరిణామమన్నారు. భక్తిమార్గమొక్కటే మనకు ముక్తిని ప్రసాదిస్తుందని, సర్వ విద్యలు సర్వేశ్వరుడిని చేరడానికే ఉపయోగపడాలన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నేత గొల్ల నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ భగువాన్‌సింగ్, పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 6.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

కొంపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మానవాళి మనుగడకు విఘాతం కలిగిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారి గంజాయి విక్రయాలు చాపకింద నీరులా విస్తరిస్తోంది. కాలేజికి వెళ్ళి చదువుకోవల్సి యువకులు గంజాయి మత్తులో జోగుతుండడం ఆందోళన కలిగిస్తుంది. మత్తు పదార్థాలకు బానిసలవుతున్న యువత తమ జీవితాలను చేజాతులా నాశనం చేసుకుంటున్నారు. నిజాంపేట్‌లో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు, బాచుపల్లి పోలీసులు సంయుక్తంగా కలిసి ముగ్గురు యువకులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.2,15,000 విలువగల 6.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వారిని విచారించగా ఒరిస్సా నుండి తెచ్చిన యువకుడు స్థానిక యువకులకు విక్రయించారని, నిజాంపేట్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో రోజువారి కూలీలకు, విద్యార్థులకు అమ్ముతున్నట్లు తెలుసుకున్నారు. ఒరిస్సాకు చెందిన రోహిత్ మచ్చ (19), కూకట్‌పల్లి ప్రకాష్‌నగర్‌కు చెందిన భోగి దుర్గ ప్రసాద్, బొల్లారం యాప్రాల్ పరిధి కౌకురుకు చెందిన పరదేశ్ ఉమేష్‌లను అరెస్టు చేశారు. వీరిపై గతంలో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎన్‌డిపిఎస్ నమోదయినట్లు దర్యాప్తులో తేలింది.

# నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే కాలేరు



ట్రాఫీక్ సమస్యపై సీఐతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

హైదరాబాద్ ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : గొల్నాక డివిజన్‌లో జైస్వాల్ గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ మొదట్లో నిర్మిస్తున్న ముఖద్వారానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై భూమిపూజ చేశారు.

**జైస్వాల్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర**

గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి కోరిన విధంగా డ్రైనేజీ,సిసి రోడ్లు మొదలైన ఇబ్బందులకు పరిష్కారాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఛే నంబర్ రూట్‌లో తిరుమల హోటల్ వరకు వెళ్లి యూటర్న్ సంబంధిత ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి అంబర్‌పేట ట్రాఫిక్ సిఐ లెనిన్ బాబుతో మాట్లాడి పలు సుచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,ప్రసన్న ,యాదవ్ రెడ్డి, రాఘవ్ గౌడ్,మధుసూదన్ చారి,తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన ఎంఆర్ఓలు..** అంబర్‌పేట ఎమ్మార్వోగా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన వీరా బాయి,డిప్యూటీ ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ హాజీ మర్యాదపూర్వకంగా కలవగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# బైకు దొంగతనాలకు పాల్పడుతున్న యువకులు అరెస్ట్

ముషీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న యువకులను దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మెహిదీపట్నంకు చెందిన మహ్మద్ సమీర్ (20), షేక్ అల్తాఫ్ (20) లు బైకులను దొంగిలించి, వాటిని స్క్రాప్‌గా చేసి హుమాయునగర్‌కు చెందిన పంచర్ షాప్ వ్యాపారి మహ్మద్ ఓమేర్ (42), మలక్‌పేటకు చెందిన స్క్రాప్ వ్యాపారి శేఖర్ (36) లతో కలసి అమ్మేవారు ఈ క్రమంలో వారు గత నాలుగురోజుల క్రితం దోమలగూడలోని ట్యాంక్‌బండ్‌పై నున్న ఏజీఎస్ బైక్ సర్వీస్ గ్యారేజి తాళం పగుల కొట్టి బైకులు దొంగిలించారు. ఎం.గణేష్ అనే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీఐ శ్రీనివాసరెడ్డి, డీఐ ఎం.వరప్రసాద్‌ల ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఎస్ఐ శ్రీగిరి శ్రీకాంత్, క్రైం టీం ఖలీల్, వంశీ, ఉదయ్‌లు విశ్వసనీయమైన సమాచారం మేరకు సమీర్, అల్తాఫ్, ఒమేర్, శేఖర్‌లను అరెస్ట్ చేసి విచారించగా దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు బైకులు దొంగతనం చేసినట్లు అంగీకరించారు. దొంగిలించిన బైకులను పార్టులుగా విప్పదీసి, స్క్రాప్ చేసి అమ్ముతున్నారని, వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని అంచనా వేశారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్న వారిని గౌరవించడం మంచి సంప్రదాయం

**మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి**



కాచం సత్యనారాయణ గుప్త-కాచం సుష్మ దంపతులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిని గుర్తించి గౌరవించుకోవడం అభినందనీయమని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'అనురాగ దంపతుల పురస్కారం-2024 ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ పురస్కారాలను కాచం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త-కాచం సుష్మ, రాజ్‌పేట ట్రస్ట్ వ్యవస్థాపకులు రాజపేట ఆంజనేయులు-రాజపేట సుజాత, ధార్మిక సేవా పరాయణులు సాంబ నాదేశ్వర్-సాంబ సునీత, ఆగమశాస్త్ర కోశిధులు సముద్రాల విజయసారథి-సముద్రాల మాధవి, విద్యావేత్త డాక్టర్ ఇ.రుద్రరాజు వెంకటకవి-ఇ.సుమతి దంపతులకు పురస్కారాలను అందించారు. రంగస్థలనటులు, యువకళావాహిని అధినేత లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆత్మీయ అతిథులుగా సామాజికవేత్త డాక్టర్ కొత్త కృష్ణవేణి, శ్రీనివాస్, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు హారతి సామ్రాట్ శివనరసింహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు. కాచం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్న వ్యక్తి కాచం సత్యనారాయణ గుప్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సప్తస్వరమాధురి నిర్వహణలో లలితారావు ఆధ్వర్యంలో గాయనీ గాయకులు చంద్రతేజ, డాక్టర్ టి.వి.రావు, సుదర్శన్ నిర్వహించిన సినీసంగీత విభావరి అందరిని అలరించింది.

# రైల్వే హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది రక్తదానం



రక్తదానం చేస్తున్న వారితో రైల్వే నర్సింగ్ సిబ్బంది

మెట్టుగూడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ రైల్వే నర్సెస్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మెట్టుగూడలోని రైల్వే హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సాటి మనిషి ప్రాణాలను కాపాడేందుకు హాస్పిటల్లోనే ఒక బ్లడ్ డోనర్స్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించి అవసరమైన వారికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సిబ్బందైన అనిసెంట్, అజిలాల్, బినోజ్, జుమోన్, దీపక్ తధితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా.నిర్మల, ఎఎన్ఓ అంజలి బాయి, అసోసియేషన్ ఆఫ్ రైల్వే నర్సెస్ ఆఫ్ ఇండియా(ఏఆర్ఎన్ఐ) అధ్యక్షురాలు ఆర్ల రేణుక, రాజక్‌కుమార్, సెక్రటరీ అమృత తదితరులు పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బందిని అభినందించారు.



తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు

## మాజీ గవర్నర్‌కు సన్మానం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : ప్రపంచ తెలుగు భాషా దినోత్సవం అక్షరయాన్ సందర్భంగా అమీర్‌పేట హరితప్లాజాలో జరిగిన వేడుకల్లో మహారాష్ట్ర మాజీ గౌవర్నర్ విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ సీనయర్ నాయ కులు పరిగెల జ్ఞానేశ్వర్, బదుగు సతీష్, భానుతేజాలు శాలువలతో సత్కరించారు.



తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా సయ్యద్ అజ్మతుల్లా హుసేని పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఇక్బాల్

## రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసిన డిటిఓ, ఎంవిఐలు**



సీపీ డా॥ అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందిస్తున్న డిటిఓ వేణు, ఎంవిఐలు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** సిద్దిపేట నూతన డిటిఓగా బాధ్యతలు చేపట్టిన పి.వేణు, ఎంవిఐలు కొండల్‌రావు, డి.క్రిస్టఫర్, పి.శంకర్ నారాయణ, ఎ ఎంవిఐ సంతోష్ రెడ్డిలు బుధవారం సీపీ కార్యాలయంలో సీపీ డా॥అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అం దించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీపీ డా॥ అనురాధ సూచించారు.

## జంగపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండలం జంగపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈవోగా దినేష్, ఎంఈవోగా అజయ్ నంద, హెచ్ఎంగా అఖిల, ఉపాధ్యాయులుగా శ్రావణి, స్నేహ, భవాని, రఫీద్, మహేష్, సాయితేజలు వ్యవహరించారు. అటెం డర్‌గా దమ్ము అనిల్ వ్యవహరించారు. ఉత్తమ విద్యా బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ హెచ్ఎం మోర జయప్రద, ఉపాధ్యాయులు భాస్కర్,నాగిరెడ్డి, వెంకటేశం, రవి, సౌజన్య, శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ సాయిలు, నరసింహ్మారెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం

**-దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి**



ఇందిరాగాంధీ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి

**మిరుదొడ్డి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** దేశానికి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని మిరుదొడ్డి బస్టాండ్ అవరణలో నూతనంగా ఏర్పా టు చేసిన స్వరీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని అయన మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశంతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు సభ్యురాలిగా గెలిచి ఉమ్మడి మెదక్ జిల్లాలో అనేక పరిశ్రమలను ఏర్పాటు చేసి తనదైన చెరగని ముద్ర వేశారని తెలిపారు. సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతారని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కేవలం డబ్బులతో మాత్రమే గెలిచారని అరోపించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి రాజకీయ వ్యబిచారిని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భూపాల్‌గౌడ్, మద్దెల సుదర్శన్, నేరండ్ల భూమాగౌడ్, హర్షద్,అక్కపల్లి బాలనర్స య్యగౌడ్, గజభీంకర్ అశోక్, అగరం కనకరెడ్డి,ఎనగంటి కిష్టయ్య,రాజు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యేకు అహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మానికి విచ్చేయాలని బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణకు అయన కార్యాలయంలో కలిసి గ్రామస్తులు అహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం గ్రామ స్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నా యకులు రత్నాకర్‌రెడ్డి, పులి కృష్ణ, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## గృహకార్మికులకు చట్టాలపై అవగాహన



గృహ కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్‌పర్సన్ విఠల్‌రెడ్డి

**సంగారెడ్డి టౌన్, పిబ్రవరి 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని అయా గృహాలలో పని చేస్తున్న గృహ కార్మికులకు బుధవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో మెడ్వాన్ కార్యాలయంలో మానపోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో నిర్వహించిన అవగాహన సమావేశానికి రిసో ర్స్‌పర్సన్ విఠల్‌రెడ్డి, డైరెక్టర్ ఎచ్ మధుసూదన్‌రెడ్డిలు హజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గృహకార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు తోటి వారితో కలిసి కట్టుగా పనిచే యాలని సూచించారు. గృహ కార్మికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో 52 మంది గృహ కార్మికులు, మెడ్వాన్ కో-ఆర్డినేటర్ పి స్వప్న, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ఏపుగా పెరిగిన ముళ్ళ కంపలు

**ప్రమాదాల బారిన ప్రయాణికులు**

**పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు**



నాగసముందర్-బంట్వారం ఆర్అండ్‌బి రోడ్డుపై ఏపుగా పెరిగిన ముళ్ల కంపలు

**బంట్వారం, ఫిబ్రవరి 20,(ప్రభాత వార్త ) :** గత రెండేళ్లుగా రోడ్డుపై ఇరువైపులా ఏపుగా మూళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి ప్రయాణికులకు తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నా... ఆర్అండ్‌బి అధికారులు ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు మండి పడుతున్నారు. వివరాలోకి వెళ్తే మండల పరిధిలోని నాగసముందర్-బంట్వారం ఆర్అండ్‌బి రోడ్డుపై ముళ్ల కంపలు ఏపుగా పెరిగిపోయాయి. ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడుతున్నారు. గత కొన్నాళ్లుగా ఇదే రోడ్డుపై అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారు. ఇందుకు ప్రధాంగా ఈ రోడ్డు డబుల్ రోడ్డు కావడం, ఇది జిల్లా కేంద్రానికి అ నుసందానం కలిగియున్న రోడ్డు కావడం వల్ల మండలం నుండే కాక ఇతర జిల్లాల నుండి ప్రయాణికులు వికారాబాద్, మోమిన్‌పెట్, తాండూరు ప్రాంతాలకు వెళ్ళేవారంత ఈ రోడ్డు మార్గంగానే వెళుతారు. అంతే కాక పెద్ద, అతిపెద్ద భారీ వాహనాలు సైతం వెళ్తుంటాయి. దింతో రెండు వైపులా వాహనాలు వస్తే సైడ్ తీసుకోని వెళ్ళాలన్న ముళ్ల కంపాలు భారీ చెట్ల లాగ పెరిగిపోయాయి. వాహనాలు అతివేగంగా వెళ్లే సమయంయంలో సైడ్ తీసుకోనేందుకు రాలేక వాహనాలు ప్రమాదాలకు గురైతున్నాయి. మండలంలో రోడ్డు ప్రమాదాలు ఆంటే ఇదే రోడ్డుపై అధికంగా జరుగుతున్నాయి. రోడ్డు మలుపుల వద్ద పెరిగిన కంప చెట్లతో ఎదురుగ వచ్చే వాహనాలు కనిపించలేక పోతున్నాయి. వాహనాలు సమీపంగా వచ్చేసరికి ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. ఈ ప్రమాదాల ు నుండి ప్రయాణికుల ను కాపాడాలన్న సంబంధిత అధికారులు స్పందించి, ముళ్ల పొదలు తోలగించాలని కోరుతున్నారు.

**గత ప్రభుత్వం రోడ్లు పటించుకోలేదు**

అల్లంపల్లి శ్రీనివాస్, బంట్వారం గత ప్రభుత్వం రోడ్ల విషయంలో ఎలాంటి సమస్యలున్న పటించుకోలేదు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తమకు ఎలాంటి బాధ్యత లేద న్నట్టుగా వ్యవహరించింది.



సల్బత్తాపూర్ సమీపంలో రోడ్డుపైకి వచ్చిన తుమ్మ చెట్టు

నాగసముందర్-బంట్వారం ఆర్అండ్‌బి రోడ్డు పై ముళ్ల పొదలు పెరిగి పోయి ప్రయాణికులకు ఇబ్బందులకు గురవడమే కాక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ముళ్ల పొదల ు తొలగించాలి.

## లక్పతి దీదీ ఆంశాల పై శిక్షణ కార్యక్రమం



నర్సాపూర్ లోని మండల సమాఖ్య కార్యాలయంలో లక్పతి దీదీ ఆంశాల పై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సూర్యారావు తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం నర్సాపూర్, శివ్వంపేట మండలాలకు చెందిన సిఏ లకు, సిసి లకు లక్పతి దీదీ అనే ఆంశం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సూర్యారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సంఘాలలోని మహిళల నుండి కనీసం 80 మందిని రాబోవు రెండు సంవత్సరాలలో సంవత్సరానికి లక్ష రూపాయిల ఆదాయం వచ్చే విదంగా సిఏ లు, సిసి లు, ఏపిఎం లు తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.ఇందుకు కావాల్సిన బేస్ లైన్,సమాచారం, నైపుణ్యాలు, శిక్షణలు, ఆర్థిక తోడ్పాటు, లైన్ డిపార్ట్‌మెంట్ సహకారంతో సాధించాలని ఆయన కోరారు.లక్పతి దీదీ అనే ఆంశంపై శిక్షణనివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలోఅదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సూర్యారావు తో పాటు ట్రైనర్స్ మోహన్, డిపిఎం రుక్మిణి, ఏపిఎం శివ్వంపేట ఏపిఎం వెంకటేశ్వర్లు,సిసి లు ఆంజనేయులు,ప్రవీణ, భాగ్య,దేవిసింగ్,రవిందర్, సరిత,స్వప్న, సిఏ లు పాల్గొన్నారు.

## డంపు యార్డులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



నర్సాపూర్‌లోని డంపు యార్డులను పరిశీలిస్తున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్,ఫిబ్రవరి 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ బుధవారం నర్సాపూర్ పట్టణంలోని డంపుయార్డులు పాతది కొత్తది లను పరిశీలించారు. అంతేగాక అక్కడ పెంచిన చెట్లను ఆయన పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ఈ ప్రాంతంలో చెట్లను రక్షించవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈమేరకు చెట్లను ప్రత్యేక శ్రద్ధతో కాపాడాలని మున్సిఫల్ సిబ్బందికి సూచించారు. పారిశుధ్య కార్మికులు పట్టణంలోని చెత్త చెదారాలను డంపు యార్డులల్లోనే వేయాలని అన్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణమంతా పరిశుభ్రంగా ఉండే విదంగా చూడాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్ల మురళీ, వార్డు అధికారి రాములు,నర్సింగ్ జేమ్స్, మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశానికి కౌన్సిలర్ల గైర్హాజర్

**-మరోసారి సమావేశాన్ని నిర్వహిస్తాం : కమిషనర్ నర్సయ్య**

**గజ్వేల్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించాల్సిన బడ్జెట్ సమావేశంకు 14 మంది కౌన్సిలర్లు గైర్హాజర్ కావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ సమావే శానికి సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాగా ఆరుగురు పాలకవర్గ సభ్యులు మాత్రమే బడ్జెట్ సమావేశానికి రావడంతో సమావేశాన్ని రద్దు చేశారు.తిరిగి సమావేశాన్ని నిర్వహించే విషయంపై కౌన్సిలర్లకు సమాచా రం అందిస్తామని తెలిపారు.

## రాజకీయాలకతీతంగా పనిచేద్దాం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొత్తూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా పనిచేసే నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... గ్రామాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతి నిధులు చొరవ చూపాలన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు గ్రామాల్లోని మిషన్ భగీరథ, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను లేవనెత్తారు. ఎమ్మెల్యే స్పందిస్తూ రానున్నది వేసవి కాలం అని దాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటిని అందించడానికి కృషి చేయాలన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ మండలానికి మిషన్ భగీరథపైతాను అధికారులతో సంప్రదించి పనులు పూర్తి చేయించామని తెలిపారు. రెండు మూడు రోజులుగా మున్సిపాలిటీలో మిషన్ భగీరథ నీరు వస్తుందన్నారు. పది రోజుల్లో కొత్తూర్ మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య తీరనుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ సమస్యలుంటే పరిష్కరించాలన్నారు. ఏవైనా స ్తంబాలు పాతబడిపోతే వాటి సా ్థనంలో కొత్త స ్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాజకీయా లాకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**సిఐటియూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.**

చేవెళ్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని గ్రామ పంచాయతీ కార్మికులు సమయానికి జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గత మూడు నెలల నుంచి కార్మికులకు జీతాలు లేకుంటే వారి కుటుంబ పోషణ ఖర్చులు పిల్లల స్కూల్ ఫీజులు కుటుంబ నిర్వహణ ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని వచ్చేవారం నుంచి విధులు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత పాలకులు కార్మికులకు సమయానికి వేతనాలు ఇవ్వకపోవడం వల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలో నడవడం సరికాదన్నారు. కాబట్టి గ్రామ పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని ఎంపిడివోల కార్యాలయాలు దిగ్బందం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర చాలా కీలకం : డిసిపి

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** నేరాలు నియంత్రించడంలో సిసి కెమెరాల పాత్ర చాలా కీలకమని రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 106 సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను డిసిపి పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడు తూ వ్యాపారస్తులు, ఇళ్లలో ఉండే వారు ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిఐ వినాయక్‌రెడ్డి, డిఐ నాగరాజు, ఎస్ఐ సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**శాంతిభద్రతల పరంగా శంకర్‌పల్లిని ఆదర్శ పట్టణంగా చేయాలి**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పట్టణాన్ని శాంతిభద్రతల పరంగా ఒక ఆదర్శ పట్టణంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకర్‌పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శంకర్‌పల్లి పట్టణంలోని గణేష్ నగర్‌లో ఉన్న నక్షత్ర యూత్ అసోసియేషన్‌తో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి కూడా ఆయన వివరించారు. ప్రజలంతా కలిసి మెలిసి జీవించి శంకర్‌పల్లి పట్టణానికి మంచి పేరు తేవాలని, శాంతి భద్రత సమస్యలు రాకుండా ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాజ్‌పేట్‌కు చెందిన మోతే రాములు (42) గత నాలుగు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఇంట్లోనే ఉంటూ అనారోగ్యంతో బాధపడుతున్న అతను బుధవారం నాడు 8 గంటల సమయంలో పక్కన ఉన్న ఇంటికి వెళ్లి సీలింగ్ ఫ్యాన్ హుక్‌కి లుంగి అంచుతో ఉరివేసుకుని చనిపోయాడు. ఇది గమనించిన అతని తల్లి, తండ్రి ఉరివేసుకున్న రాములును కిందకు దించి చూడగా చనిపోయి ఉన్నాడు. ఈ సంఘటనపై మృతుని భార్య మోతె శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త అనారోగ్య సమస్యలు తట్టుకోలేకే జీవితంపై విరక్తి, మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య ఆ ఫిర్యాదులో తెలిపింది.

## యువతిని వేధించిన కేసులో మూడేళ్ల జైలు శిక్ష

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన యువతిని వేధించిన కేసులో ముద్దాయి గున్నాల శ్రీరామ్‌రెడ్డికి చేవెళ్ల ఏఎస్‌జె కోర్టు మెజిస్ట్రేట్ బుధవారం మూడేళ్లు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కేసుకు సంబంధించి సరైన సాక్ష్యాధారాలు సమర్పించి కోర్టులో శిక్ష పడేలా చేసిన ఐఓ ఎస్ఐ లక్ష్మీనారాయణ, ఇన్‌స్పెక్టర్ జి.వినాయక్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్‌లను రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, నార్సింగ్ ఏసిపి రమణగౌడ్ అభినందించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 21,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను మాజి సర్పంచ్ బాల్‌రాజు ప్రారంబించారు. గ్రామంలోని 8వ వార్డులో నూ తనంగ సిసి రోడ్డు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజల విన్నపం మేరకు సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన పెర్కొన్నారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగీర్, రవికుమార్, బీమ్ రాజు. సురేందర్, దీక్షిత్‌రెడ్డి, రాములు, రాజు, వెంకటయ్య, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**నిజమైన నమ్మకాన్ని కల్పించడమే లక్ష్యం**

శామిర్‌పేట ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : హైదరాబాద్ యొక్క ప్రామాణికత వారసత్వాన్ని జరుపుకుంటున్నారు.హ్యూగా లగ్జరీ గూడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో సనోయ్‌ను పరిచయం చేసింది.ఇది ఒకరి నిజమైన స్వభావాన్ని స్వీకరించే నగర సంప్రదాయాన్ని ప్రతిధ్వనిస్తుంది. వారసత్వం,ప్రామాణికతలను దైనందిన జీవితంలో చక్కగా అల్లిన ఈ ఆవిష్కరణ నగరం యొక్క నిజమైన నమ్మకాన్ని ప్రతిభింస్తున్నట్లు వెల్లడించారు.

## షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్‌లో ఘనంగా 9వ వార్షికోత్సవం



షాహీన్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూట్ 9వ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని షాహిన్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూట్‌లో బుధవారం 9వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నేత డాక్టర్ ఉజ్వల్‌రెడ్డిని స్కూల్, కళాశాల డైరెక్టర్ అబ్దుల్ పుర్కాన్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, అందుకు ఉపాధ్యాయులు తమ వంతు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ అధికారులతో సమన్వయ సమావేశం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు**



ఇన్సురెన్సు అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మర్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్‌రావు ఇన్సురెన్స్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు ఆధ్వర్యంలో సాగిన సమన్వయం సమావేశాన్ని ఉద్దేశించ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులు రాజీపడేలా అన్ని కేసులు త్వరితంగా పరిష్కారం అయ్యేలా విధంగా కృషి చేయాలని ఇన్సురెన్స్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్సురెన్స్ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కేతికి అధికారులపై డిప్యూటీ ఇంజనీర్ అక్షింతలు



కేతకి అమృతగుండను పరిశీలిస్తున్న డిప్యూటీ ఇంజనీర్ ఓం ప్రకాశ్

**ఝరాసంగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర్ ఆలయ అధికారులపై డిప్యూటీ ఇంజనీర్ ఓం ప్రకాష్ అక్షింతలు చల్లారు. బుధవారం ఆలయానికి చేరుకున్న డిఇవిఓ ప్రకాష్ ఆలయ పరిసరాలతో పాటు భక్తులు పవిత్రంగా బావించే అమృతగుండం అపరిశుభ్రంగా ఉండటంతో అధికారి ఆలయ అధికారులపై విరుచుకుపడ్డారు.ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడరా అని ప్రశ్నించారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు అమృతగుండం పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం మీది కాదా అని నిలదీశారు. ఒక ముందు ఆలయ పరిసరాలను, అమృతగుండం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో సంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, జూనియర్ అసిస్టెంట్ శివకుమర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఓం ప్రకాశ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మల్చెల్మాలో కెనరా బ్యాంక్ ప్రారంభం




మల్చెల్మ కెనరా బ్యాంక్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న ఆర్ఎం శ్రీనివాస్

**జహీరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని మల్చెల్మాలో బుధవారం కెనరా బ్యాంక్‌ను నిజామాబాద్ ఆర్ఎం బి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కెనరా బ్యాంక్ సేవలను మరింత విస్తృతంగా అందంచేందుకు తమ శాఖ తగు ఏర్పాటుల చేస్తున్నామన్నారు. మల్చెల్మా గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనెజర్ గోపాల్‌రెడ్డి, జమీరాబాద్ చీఫ్ మేనెజర్ భీమా రాఘవేందర్, మల్చెల్మా బ్రాంచ్ మేనెజర్ అరవింద్‌రావు, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, సొసైటీ చైర్మన్ ఎం బుచ్చిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మెదక్ హై వే రోడ్డులో వీధి దీపాల లైటింగ్ ఏర్పాటు

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, వాహనదారులు**

**నర్సాపూర్,ఫిబ్రవరి 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడు నైషనల్ హై వే్డలో వీధి దీపాలు లేక ఈ నేషనలన హైవే రోడ్డు లో ప్రతి నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారు. ఈమేరకు పలువురు నాయకులు నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డు నేషనల్ హేవే రోడ్డు లో వీధి దీపాల లైటింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. ఇందుకు స్పందించిన మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ నర్సాపూర్‌మెదక్ నేషనల్ హే వే రోడ్డు లో వీధి దీపాల లైటింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీసనర్ జైత్‌రాంనాయక్ ను ఆదేశించగా వెంటనే మున్సిపల్ కమీషనర్ జైత్‌రాంనాయక్, ఈ రోడ్డులో హాంసఫర్ దాబా ముందు మూలమలుపు గుండా చిన్నచింతకుంట బస్ స్టేజీ వరకు వీది దీపాల లైటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.దీంతో ఈ నేనల్ హై వే రోడ్డంతా వెలుగులతో రిండి పోయింది రాత్రి సమయాల్లో పట్ట పగలుగా మారింది. దీంతో ఈ రోడ్డు న పోయే వాహనదారులకు ఎంతో సౌకర్యం కలిగింది. ఈ ప్రధాన రోడ్డులో వీధిదీపాల లైటింగ్ ఏర్పాటు చేయడంతో నర్సాపూర్ పట్టణ ప్రజలతో పాటు ఈ రోడుడ్న పోయే వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ కు, మున్సిపల్ కమీషనర్ జైత్‌రాంనాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.


జోగిపేట నుంచి అయోధ్యకు బయలుదేరిన భక్తులు

## అయోధ్య బయలుదేరిన భక్తులు

**జోగిపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామమందిర దర్శన అభియాన్‌లో భాగంగా బుధవారం జోగిపేట నుంచి అందోలు నియోజక వర్గానికి చెందని భక్తులు బయలుదేరి వెళ్లారు. వీరంతా జోగిపేటలోని వీర హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం పూర్తిచేసిన అనంతరం పబ్బతి హనుమాన్ మందిరం వరకు భజన చేసుకుంటూ వెళ్లారు. కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తిరెడ్డి, అందోలు అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, కోకన్వీనర్ మహేష్కర్ సుమన్, పుల్కల్ మండలల అధ్యక్షులు కుమ్మరి పందరిలతోపాలు నాయకులు పాల్గొన్నారు.

## సాయిజ్యోతినగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్


సాయిజ్యోతినగర్‌లో సమస్యలుతెలుసుకుంటున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సాయిజ్యోతినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బుధవారం జలమండలి మేనేజర్ జనార్ధన్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలనీలో దశాబ్ద కాలం క్రితం వేసిన డ్రనేజి లైన్ పాడవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కొత్త పైప్‌లైన్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ జలమండలి మేనేజర్‌కు సూచించారు. కాలనీలో కొత్త డ్రైనేజి లైను, సీసీ రోడ్డు నిర్మించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పుష్పనగేష్ కాలనీ వాసులకు హామి చేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పెంటయ్య, రవి, సత్తయ్య గౌడ్, భూపాల్‌రెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

## కుర్తివాడలో ఉపాధ్యాయులైన విద్యార్థులు


కుర్తివాడలో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలనను ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా హర్షవర్ధన్, డీఈఓగా జశ్వంత్, ఎంఈఓగా బింధు, ప్రధానోపాధ్యాయులుగా స్పందన, ఉపాధ్యాయులుగా దివ్య, వరలక్ష్మి, లక్ష్మణ్, నిఖిలాస్, సపురానిషాత్, అజయ్, దుర్గేష్, గిరిబాబులు వ్యవహరించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణం, అంజాగౌడ్, శ్యాంకుమార్, శివలింగాగౌడ్, లోక్యా, శివకుమార్, నరేందర్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, భూలిభాయి హన్నన్, స్వప్న పాల్గొన్నారు.


## మతసామరస్యానికి ప్రతిక పీర్‌గైబ్ సాహెబ్ జాతర


పీర్‌గైబ్ సాహెబ్ దర్గాకు చాదర్‌ను కప్పుతున్న జడ్పీటిసి స్వప్నభాస్కర్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యాల్‌కల్ గ్రామ శివారులోని కొండగట్టుపై కొలువుదీరిన పీర్‌గైబ్ సాహెబ్ దర్గా వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే పీర్ గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాలను పురష్కరించుకుని దర్గాను కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో (వారం రోజుల్లో లక్షల్లో) దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. ఇందులో భాగంగా బుధవారం జరిగిన జాతర ఉత్సవాలకు జడ్పీటసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్ దర్గాకు చేరుకుని దర్గాకు దట్టీ (చాదర్)ను బహూకరించారు. కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ నిర్వాహకులు మక్సూద్, న్యాల్‌కల్ సొసైటీ డైరెక్టర్ అశోక్ పాటిల్, బిఆర్‌ఎస్ మైనార్టీ నాయకలు ఇసాంపటేల్, నాయకులు జక్కుల శ్రీనివాస్, కుద్దుస్, ముస్తఫా పాల్గొన్నారు.

## బెజ్జంకిలో పర్యటించిన ఎమ్మెల్యే

**బెజ్జంకి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని పాపన్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంజనేయ స్వామి అలయంలో విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ స్తంభం ఏర్పాటు కార యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరాపూర్‌లో విశ్వకర్మ భవన ప్రహారి గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంబేద్కర్ భవనం ప్రహారి నిర్మాణం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని వినతి పత్రం అందజేయగా అయన సానుకూలంగా స్పందించారు. మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అ ంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికి పూలమొక్కను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో బోనాల ఉదయ్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, పులి కృష్ణ, అక్కరవేణి పోచయ్య, దోనె వెంకటేశ్వరరావు, మాంకాళి ప్రవీణ్, రొడ్డ మల్లేశం ఉన్నారు.


స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

# రామాయంపేటలో బిఆర్‌ఎస్ పార్టీకి షాక్

### నలుగురు కౌన్సిలర్ల రాజీనామా.... మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక...

**రామాయంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీకి బీటలు వారాయి...ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దించాక రాష్ట్రంలో టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లపాటు రామాయంపేటలో ఆపార్టీకి ఎదురులేకుండా పోయింది. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నాయకత్వంలో టీఆర్‌ఎస్ పార్టీ మరింతగా పెరిగింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ ప్రజానీకం రాష్ట్రంలో మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టింది. దీంతో రాష్ట్రంలో ఉన్న పలు మున్సిపాలిటీల్లో కొంతమంది కౌన్సిలర్లు చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టడం...మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరుగుతుంది. సరిగ్గా ఈ కోవలోకే రామాయంపేట మున్సిపాలిటీ కూడా చేరింది. తాజాగా ఈ మున్సిపాలిటీకి చెందిన నలుగురు టీఆర్‌ఎస్ కౌన్సిలర్లు 2, 6, 9, 11 వార్డులకు చెందిన సుందర్‌సింగ్, దేమె యాదగిరి, దేవుని జయరాజు, చిలుక గంగాధర్‌లు బుధవారం నాడు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారు టీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులమై ఆపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మరి కొంతమంది కౌన్సిలర్లు కూడా తమ వెంట వస్తారని, త్వరలోనే చైర్మెన్‌పై అవిశ్వాసం ప్రవేశపెడతామని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నాయకత్వంలో నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని కౌన్సిలర్ దేమె యాదగిరి తెలిపారు.


మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న కౌన్సిలర్‌లు

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**నంగునూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పాలమాకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్‌రెడ్డి తమ్ముడు మరణించడంతో బాధిత కుటుంబీకులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమె ్మల్యే తన్నీరు హరీష్‌రావు బుధవారం పరామర్శించి ఓదార్చారు. అలాగే పాలమాకుల గ్రామంలో బిఆర్‌ఎస్ నాయకులు అసర్ల యాదయ్య తల్లి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం తులసీదాస్ ప్రమాదవశాత్తు గాయలు తగలడంతో పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట పార్టీ నాయకులు మల్లయ్య, వేముల వెంకటరెడ్డి, రాగుల సారయ్య, జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, వేణుచక్రవర్తి, వెంకట్, రవి, పర్శరాములు, జానీ ఇమ్రాన్, చింటూ, నరేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**సిద్దిపేట రూరల్(చిన్నకోదూరు), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఏలేటీ అరుణారాజారెడ్డి అన్నారు. చిన్నకోదూరు మండల పరిధిలోని మాచాపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రూ.35 వేల విలువ చేసే క్రీడ దుస్తులను 85 మంది విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. భవిష్యత్‌లో విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గాజుల బాబు, తాజా మాజీ ఉప సర్పంచ్ పున్నం సురేష్, హెచ్‌ఎం దేవయ్య, ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, దేవదాసు, మంజుల, లావణ్య పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో క్రీడా దుస్తులను అందించిన ఏలేటీ అరుణారాజారెడ్డిని ఉపాధ్యాయులు సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడొద్దు

**కొల్చారం,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరూ కూడ అధైర్య పడోద్దని, ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేషం గౌడ్, రంగంపేట గ్రామ అధ్యక్షుడు గొండ కృష్ణ అన్నారు. బుధవారం నాడు కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో భూపతి పెంటయ్య,రెండో కుమార్తె మృతి చెందారు. ఈ విషయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డి దృష్టికి తిసుకెళ్లడంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహయం అందించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గోండ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు నాగులగారి పీఎసీఎస్ ఏర్పుల రమేష్, డైరెక్టర్ వార్డు మెంబర్, ఒకటో వార్డు మాజీ మెంబర్ హోసన్న గారి రమేష్, లింగాపూరం, యాదగిరి, సాంబ శ్రీను, హోసన్న గారి వెంకట్ అల్లి చందు సీతారం వెంకట్ రాములు, తదితరులు పాల్గోన్నారు.

## సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితురాలికి ఫోన్ అప్పగింత

**చేర్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీతో బాధితురాలికి చేర్యాల ఎస్సై దామెదర్ బుధవారం అందించారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన బూరుగు నవనీత అనే మహిళ తన రెడ్మి నోట్ ఐ మొబైల్ ఫోన్‌ను ఈ నెల 14 తారీఖున తన ఫోన్‌ను పోగోట్టుకోగా, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వెబ్‌సైట్లో ఫోన్‌కు సంబందించిన ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. దీంతో ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో సంబందిత వెబ్‌సైట్లో అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. అతని నుండి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, ఫోగొట్టుకున్న మహిళకు సమాచారం అందించడంతో చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై దామోదర్ బుధవారం సదరు మహిళకు అందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.


బాధితురాలికి ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్సై దామోదర్



రామాయంపేటలో ప్రారంభించిన ఆధార్‌సేవా కేంద్రం

## రామాయంపేటలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

**రామాయంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఎట్టకేలకు ప్రజల కష్టాలు కొంతవరకు తీరాయి.. అతి చిన్న సమస్యతో ఇంతవరకు రామాయంపేట పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. దీనికి ప్రధాన కారణం రామాయంపేట పట్టణంలో ఆధార్‌సేవాకేంద్రం లేకపోవడమే... ఎవరైనా వ్యక్తులు ఆధార్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే పక్కనే ఉన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరుకు వెళ్లాల్సి వచ్చేది. ప్రతి పథకానికి ఆధార్‌కార్డు కంపల్సరీ కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రామాయంపేట పట్టణంలో ఆధార్‌సేవా కేంద్రం లేక పడరాని పాట్లు పడుతున్నామని ఇక్కడి ప్రజానీకం గతంలో మంత్రిగా ఉన్న హరీష్‌రావుకు, ఎమ్మెల్యేగా ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డికి ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకున్న పాపాన పోలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎనిశెట్టి అశోక్‌గుప్తా తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పట్టణంలో ఆధార్‌సేవాకేంద్రంను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయంపేట పట్టణంలో మార్పులు మొదలయ్యాయని తెలిపారు. పట్టణంలో కొన్ని నెలలుగా ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు నాయకత్వంలో రామాయంపేట మున్సిపాలిటీతో పాటు, మండలం అభివృద్ది పథంలోకి నడుస్తుందన్నారు.

## బాలింతలకు కిట్ల పంపిణీ

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాలింతలకు కిట్టు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేజీబివి, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సారిక మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున బాలింతలకు కిట్లు అందచేయడం జరిగిందన్నారు. ఫైనాన్షియల్ లిటరస్ రమేష్ బేటీ బచావో బేటీ పడావోపై వివరించారు. స్పెషలిస్ట్ నాగమణి, కవితలు లైంగిక వేదింపులు, బాల్య వివాహాలపై, ఫోక్సో యాక్ట్‌లపై వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరన నరసమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, విజయలక్ష్మి, ఐసిడిఎస్ స్టాఫ్ టీచర్లు, ఆశ వర్కర్లు, లాఫింగ్ మాదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ తోటలను సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి

**మర్కుక్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** ఆయిల్‌ఫామ్ సాగుతో తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు రైతులు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆయిల్ ఫామ్ సాగు, వరి పంటలను ఏఓ నాగేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు వరి సాగులో వ్యవసాయాధికారుల సూచనలు పాటించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుచేసిన నాలుగు సంవత్సరాల నుండి దిగుబడి మొదలవుతుందని, రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై మొగ్గు చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.


ఆయిల్‌ఫామ్ తోటను సందర్శిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

## వరిలో గంధక దుష్ప్రభావ నివారణకు చర్యలు తీసుకోవాలి : ఏవో

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):** మండలంలోని పలు గ్రామాల్లో వరిపైర్లు గంధక దుష్ప్రభావం వల్ల తీవ్రంగా దెబ్బతింటున్నాయని, వాటి నివారణకు రైతులు వెంటనే చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి, మునిగడప, తీగుల్ తదితర గ్రామాల్లో వరి పంటలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే పొలంలో సంవత్సరాల తరబడి వరి సాగు చేయడం వల్ల వరిలో సల్ఫర్ దుష్ప్రభావం వస్తుందని, దీనివల్ల 30 నుండి 50 శాతంవరకు పంట దిగుబడి నష్టం జరుగుతుందని అన్నారు. వరి పంటలో ఇటువంటి పరిస్థితికి కారణం పంట పొలాలలో అధిక నీరు ఉండడం, పంటలోనివేర్లకు తగినంత గాలి అందక పోవడంతో ఈ దుష్ప్రభావం వాటిల్లుతుందన్నారు. నేలలో ఇనుము దాతువు లోపం ఉండే పొలాల్లో, బరువు నేలల్లో సల్ఫర్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్స్ ఎరువులను అధికంగా వాడడం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ గానీ అమ్మోనియం సల్ఫేట్ గానీ ఎక్కువగా వాడటం వల్ల ఇలాంటి నష్టం వాటిల్లుతుందన్నారు.

**సల్ఫైడ్ దుష్ప్రభావం కలిగిన మొక్కలను గుర్తించడం..**

సల్ఫైడ్ దుష్ప్రభావం వల్ల వరి మొక్కలు పంటలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తం పసుపు వర్ణంలోకి మారి ఎదుగుదల క్షీణిస్తుందని, పొలంలోకి దిగి గమనించి నట్లయితే మట్టి మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడిపోతుందని, అదేవిధంగా మట్టి నుంచి కుల్లిన వాసనను గమనిస్తామని అన్నారు. పొలంలో నడుస్తున్నప్పుడు బుడగల రూపంలో గాలి బయటకు రావడం చూస్తామన్నారు. దీనిని గమనించడానికి మొక్కను వేర్లతో సహా బయటకు తీసినప్పుడు వేర్లు కుళ్ళిన గుడ్ల వాసన వస్తుందని, వేర్లు పూర్తిగా నల్లగా మారి ఉండడం గమనిస్తామన్నారు. వీటి నివారణకు పొలంలో ఎత్తువంపులు లేకుండా చూసుకోవాలన్నారు. పొలంలో నీరు పూర్తిగా తీసివేసి సన్నని నెర్రెలు వచ్చేవరకు ఆరబెట్టి అప్పుడప్పుడు నీటిని అందివ్వాలన్నారు. అదేవిధంగా లీటర్ నీటికి ప్రొపినెబ్ 3 గ్రాములు లేదా 2 గ్రాముల కార్బన్‌డిజం మరియు మంకోజెబ్ 10 గ్రాములు 19-19-19, 3 గ్రాముల ఫార్ములా 4 మిశ్రమాన్ని కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.


వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ వసంతరావు

## ఉన్నత లక్ష్యాలు సాధించేలా చదువులు సాగాలి

### అందోలు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

**జోగిపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** విద్యార్థులు చిన్ననాటి నుంచే గొప్ప లక్ష్యాలను ఎంచుకుని, అందుకు తగ్గట్టు కష్టపడి చదివితే జీవతంలో గమ్యాన్ని చేరుకోగలుగుతారని అందోలు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.సాయిలత అన్నారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎంత ఎక్కువగా కష్టపడితే అంత ఉన్నతమైన స్థానాలను చేరుకోగలుగుతారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలను వీడుతున్న విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ రత్నరాజు, వైస్ ప్రిన్సిపాల్స్ అజ్మత్‌బేగం, స్వర్ణలత, సూపరింటెండెంట్ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి


సౌకర్యాలు కల్పించాలని డిఈఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు (మరుగుదొడ్లు, తాగునీరు) సౌకార్యాలు కల్పించాలని టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమహన్ చారి, సభ్యులు శ్రీనివాస్ చారిలు జిల్లా విద్యాధికారికి బుదవారం వినతిపత్రం సమర్పించారు. పాఠశాలల్లో సౌకర్యాలు విద్యార్థులు పాట్లు పడుతున్నారని, విద్యార్థినులు సౌకార్యాలేమితో తమ చదువులను మధ్యలోనే ఆపేసుకుంటున్నట్లు వారు గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడ సౌకర్యాలు ఉండేలా చూడాలని, విద్యా ప్రమాణాలు మెరుగకు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

## ఇథనాల్ కర్మాగారం అనుమతులు రద్దు చేయాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న నర్సింహులపల్లె గ్రామస్థులు

**బెజ్జంకి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పోతారం, నర్సింహులపల్లె గ్రామాల మధ్యలో ఇథనాల్ కర్మాగారం ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని బుధవారం నర్సింహులపల్లె గ్రామస్తులు ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారులు సమస్యలపై వెంటనే స్పందించాలి : ఎంపిపి


మాట్లాడుతున్న ఎంపిపి భాగ్యలక్ష్మీరెడ్డి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ప్రత్యేక అధికారులు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై తక్షణమై స్పందించి పరిష్కరించాలని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, వీధి దీపాలు,పారిశుద్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రత్యేక అదికారులు గ్రామాలను పర్యవేక్షించి గ్రామ సభలను ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, తహసీల్దార్ మన్నన్, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గోన్నారు.

## శ్రీసీతారాముల కళ్యాణానికి పుస్తెలు, మెట్టెల అందజేత



పుస్తెలు, మెట్టెలను అందిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్‌రెడ్డి

**నర్సాపూర్ రూరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధి నత్నాయపల్లి గ్రామంలో శ్రీసీతారాముల కళ్యాణానికి పుస్తెలు, మెట్టెలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్‌రెడ్డి బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసీతారాముల కళ్యాణానికి పుస్తెలు, మెట్టెలను అందించడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శ్రీసీతారాముల దయ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి యాస సాయమ్మ సత్యనారాయణ, నత్నాయపల్లి గ్రామస్తులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

**నర్సాపూర్ రూరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరం అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుధవారం నాడు మండల పరిధి నత్నాయపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మరియు నవగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో వారు పాల్గోని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి, సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ అధ్యక్షులు అశోక్‌గౌడ్, ముసాపేట్ మోహన్ దాస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.


శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు